19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 06 ఆగస్టు 2025 పేజీలు : 8

## 1611 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 5 :** జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కలిశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంను చేపట్టిందని ఆయన తెలిపారు. అయితే వివిధ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరుకు గతంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను నివేదిక కోరారని వివరించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.

# స్థానికంలో డబ్బే ముఖ్యం






## "నగదు" కోసం ఆశావహుల వెదుకులాట!

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్) :** స్థానిక ఎన్నికలు రానున్నాయి. మూడునెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటూ.. హై కోర్టు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఐతే.. ఈ లోపు బిసి రిజర్వేషన్ల అంశం తెరమీదకు రావడంతో రిజర్వేషన్ల ఆమోదం అయిన తర్వాతే.. ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్న ప్రచారం జరుగుతోంది. బిసి రిజర్వేషన్ల అంశం కేంద్రం పరిధిలోనిది కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది. 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదమైనా.. కాకున్నా.. ఎన్నికలు నివహించాల్సిన ఆవశ్యకత ఏర్పడుతోంది. ఇదిలాఉంటే.. స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ లకు కార్యవర్గాలు లేక పాలన పడకేసింది. ఎలాగైనా మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించక తప్పని పరిస్థితి ఉత్పన్నమవుతోంది. మరోవైపు ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు ఒకవైపు ఏర్పాట్లు చేస్తోంది. ఓటర్లు లిస్టులూ సిద్దంగానే ఉన్నాయి. డబ్బున్నోళ్ళు ఆదే ఆటగా.. స్థానిక ఎన్నికలు తయారయ్యాయి. ఓటర్లకు డబ్బు పంపిణీ.. ప్రచారం, చోటా మోటా.. నాయకులను కొనడం, పోల్ మేనేజ్మెంట్ తదితర అంశాలు కీలక భూమిక పోషిస్తాయి. స్థానిక పోరు రాజకీయాలను రక్తి కట్టిస్తాయి. ఉత్కంఠను రేపుతాయి. మద్యం ఏరులై పారుతుంది. రాజకీయం పూటపూటకు రంగులు మారుతూ ఉంటుంది. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు భిన్నంగా స్థానిక ఎన్నికలు జరుగుతాయి.

**ఆశావహుల ఎదురుచూపు!**

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటింది. గతంలో స్థానిక సంస్థలన్నీ బి ఆర్ ఎస్ ఆధిపత్యంలోనే ఉండేవి. కానీ రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ హవా నడుస్తుండడంతో.. ఆ పార్టీ నుండి చాలా మంది ఆశావహులు పదవులు దక్కించుకోవాలని చూస్తున్నారు. గ్రామాల్లో సర్పంచులుగా, ఎంపిటిసిగా, పట్టణాల్లో కౌన్సిలర్లుగా గెలిస్తే. సమాజంలో గుర్తింపు, పరపతి, పేరు ఉంటాయనే ఉద్దేశంతో చాలా మంది ఉన్నారు. గతంలో ఎన్నికైన వారు కూడా.. తిరిగి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

**డబ్బు నీళ్లలా ఖర్చు..!**

స్థానిక ఎన్నికల్లో డబ్బు నీళ్లలా పారనుంది. సర్పంచ్, ఎంపిటిసి, కౌన్సిలర్, జెడ్పిటిసి లుగా ఎన్నిక కావాలంటే.. అందరితో మంచి సంబంధాలు, పార్టీ టికెట్ / గుర్తింపు ఉండడంతో.. పాటు.. డబ్బు కూడా నీళ్లలా ఖర్చు చేయాల్సిందే.. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ గా గెలిచేందుకు కోటి రూపాయలు ఖర్చు చేసిన వాళ్ళు కూడా ఉన్నారు. కౌన్సిలర్ గా పోటీ చేసి -2లో

పెద్దవాగు బ్రిడ్జిలకు ఇరువైపుల

# శాశ్వత బిటి రోడ్డు నిర్మించాలి

**-దుమ్ముదూలి నుంచి రక్షణ కల్పించాలని ప్రజల నిరసన**





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 5 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం రాజక్కపల్లె గ్రామాల మధ్యనున్న పెద్దవాగు పై కాళేశ్వరం లింక్ 2 ప్రాజెక్ట్ నిర్మాణ పనులను మేఘా కంపెనీ చేపట్టిన విషయం తెలిసిందే, దీనిలో భాగంగా ప్రాజెక్టు తోపాటు వాగుపై రెండు వంతెనలనునిర్మించడానికిగానుమెటీరియల్ కోసం భారీవాహనా లు వాడడంతో పెద్దవాగు పై నిర్మించిన వంతెనలకుఇరువైపు లా రాష్ట్ర రహదారి,రాజక్కపల్లె నుండి జగదేవుపేట వెళ్లే రహదా రి పూర్తిగా చెడిపోయి గత కొన్ని సంవత్సరాలుగా ప్రయాణికులు, ఎస్సీ,ఒడ్డెర కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ఎప్పుడూ రద్దీగా ఉండే రాష్ట్ర రహదారిపై వెళ్లే వాహన చోదకు లు నానా అవస్థలకు గురికావడం తో వంతెనకు ఇరు వైపులా డస్ట్ కంకర చిప్స్ తో మేఘా కంపెనీ గుంతలు పూడ్చితాత్కాలికంగామరమ్మతులు చేపట్టింది.కాని దీనిపైనుండి వాహ నాలు వెళితే పెద్దఎత్తున దుమ్ముదూలి ఎగిసి పడి వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. దీనితోఇట్టిరోడ్డు ను వెంటనే శాశ్వత బిటి రోడ్డు నిర్మించి దుమ్ముదూలి నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ మేఘా కంపెనీ కి చెందిన భారీ వాహనాలను మంగళవారం వాగు బ్రిడ్జి పై నిలిపివేసి రాజక్కపల్లె గ్రామస్థు లు నిరసన తెలిపారు. అయితే ఈరహదారిని -2లో

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి






**-14వరకు భూ భారతి సమస్యలు పరిష్కరించాలి.**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 5:** సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పారదర్శకంగా ఉండాలని, ఈ నెల 14లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ లో జరుగుతున్న పరీక్షలతో పాటు ఔట్ పేషంట్లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేసుకొవాలని, వ్యాది నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించడానికి అవకాశముంటుందన్నారు. సిబ్బంది సకాలంలో విధులకు 2లో

## టీయుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శికి సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఆగస్టు 5 :** టీయుడబ్ల్యుజె హెచ్ 143 జిల్లా జాయింట్ సెక్రటరీగా ఇటీవలే నియామకమైన బిజ్జారపు నవీన్ ను మెట్ పల్లి ప్రెస్ క్లబ్(హెచ్143)అధ్యక్షుడు లక్కంమల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ విలేఖరుల సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు.జిల్లా జాయింట్ సెక్రెటరీ నవీన్ మాట్లాడుతూ టీయుడబ్ల్యుజె(హెచ్143) యూనియన్ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని,సభ్యులకు అండగా జిల్లా యూనియన్ నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి గౌడ్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘునాథ్, బండారి శివ,ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి దురిశెట్టి హరీష్ లతో పాటు ,మారుతి,విజయ్, అనిల్, వెంకటేశ్వర్లు,రత్నాకర్, నరేందర్,స్మరన్ బాబు,రాజేష్,మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెంపు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 5 :** తల్లిపాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు అందించాలని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు.తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలను ఆరు నెలల వరకు బిడ్డకు అందించాలని సూచించారు. తల్లిపాలల్లో పోషక విలువలుంటాయని, ఐదేళ్ల వరకు పిల్లలను అంగన్ వాడి కేంద్రానికి పంపించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

### పెద్దవాగు బ్రిడ్జిలకు ఇరువైపుల

## శాశ్వత బిటి రోడ్డు నిర్మించాలి

**మొదటి పేజీ తరువాయి....**ఆనుకొని విద్యుత్ సబ్ స్టేషన్ ఉండడంతో శాశ్వత రోడ్డు నిర్మించేందుకు ఆటంకం కలుగుతుందని మేఘా కంపెనీ వారు కారణం చూపుతూ కాల యాపన చేస్తున్నారు.ఇక్కడి సబ్ స్టేషన్ ను వేరేచోటికి మార్చ డానికి స్థలాన్ని సేకరించడం తో పాటు నిధులు కూడా మంజూరి చేయడం జరిగింది.కానివిద్యుత్ అధికారులు నూతన సబ్ స్టేషన్ నిర్మాణంలో జాప్యంచేస్తున్నారు. ఏదీ ఏమైనా వెంటనే సబ్ స్టేషన్ ను మార్చి పెద్దవాగు పై నిర్మించి న వంతెనలకు ఇరువైపులా, జగదేవుపేట రహదారికి శాశ్వత బిటి రోడ్డునిర్మించి దుమ్ముదూలి నుండి ప్రజలకు,ప్రయాణికులకు రక్షణ కల్పించాలని సంబంధిత అధికారులు,మేఘాకంపెనీని డిమాండ్ చేస్తున్నారు.త్వరలో శాశ్వత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ప్రజల తోఆందోళనచేపడతామనిమాజీ ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటే ష్ హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....** హాజరై సమయపాలన పాటించాలన్నారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, తహసీల్దార్ రమేష్, మండల వైద్యాధికారి వాహిని, సంబందిత అధికారులున్నారు.

# స్థానికంలో... డబ్బే ముఖ్యం

**మొదటి పేజీ తరువాయి....**ఓటుకు ఐదువేలు గత ఎన్నికల్లో పంచిన వరకు సందర్భాలున్నాయి. ఎన్నికల్లో డబ్బే కీలక పాత్ర వహించనుందనేది నిర్వివాదాంశం.

**డబ్బు ఎలా?**

స్థానిక ఎన్నికల్లో ఆశావహులకు డబ్బు సమకూర్చుకోవడం సవాల్ గా మారింది. ఆశావహులు చాలా మంది రియల్ వ్యాపారంలో ఉన్నారు. ప్రస్తుతం రియల్ వ్యాపారం ఊపుమీద లేదు. ప్లాట్లు, భూములు ఉన్నప్పటికీ.. లిక్విడ్ క్యాష్ లేదు. ఒకవేళ భూములు, ప్లాట్లు విక్రయించేందుకు ప్రయత్నించినా అమ్ముడుపోని పరిస్థితి నెలకొంది. అలాగే అన్ని రకాల వ్యాపారాలు మార్కెట్ లో డౌన్ లో ఉన్నాయి. డబ్బులు మార్కెట్లో పుట్టడం లేదని, పరిస్థితి ఇలాగే కొనసాగితే... ఇబ్బందులు తప్పవని ఆశావహులు అభిప్రాయ పడుతున్నారు. గతంలో ఎన్ ఆర్ ఐ ల కుటుంబసభ్యులు ఎన్నికల్లో పోటీ చేసి అమెరికా డబ్బులు నీళ్లలా ఖర్చు చేసే వారు. కానీ ప్రస్తుతం అమెరికాలో పరిస్థితి బాగా లేకపోవడంతో.. అక్కడి నుండి డబ్బు ఫ్లో కూడా గణనీయంగా తగ్గింది. మండల స్థాయి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుండి చాలాకాలంగా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. బహిరంగ మార్కెట్లో వడ్డీకి కూడా డబ్బులు దొరకని పరిస్థితి చాలా మంది ఎదుర్కొంటున్నారు. ఆశావహులు స్థానికంలో పోటీకి మానసికంగా సిద్ధమైనప్పటికీ నగదు సమయానికి అందుతుందా? లేదా? అనే మానసిక ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఏదిఏమైనా స్థానిక ఎన్నికల్లో డబ్బే ప్రధానం కానుంది. డబ్బే.. గెలుపోటములను ప్రభావితం చేయనుంది. నగదు సమకూర్చుకోవడం కోసం.. ఆశావహులు ఇప్పటినుండే తంటాలు పడుతున్నారు.

## తెలంగాణలో బీసీలను దగా చేసింది కాంగ్రెస్ పార్టీ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 5 :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలను దగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పర్యటించారు. రాష్ట్ర అధ్యక్షునిగా మొదటిసారి జిల్లా కేంద్రానికి రావడంతో బిజెపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడు తూ పెద్దపల్లి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, కాంగ్రెస్ పార్టీ కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తూ కేంద్రంపై ఆరోపణలు చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రైతు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వలేక కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో నాటకాలు ఆడుతుందని, సన్న రకం బియ్యం పంపిణీ విషయంలో మెజారిటీ శాతం కేంద్ర ప్రభుత్వానిదే వాటా ఉందని, రానున్న రోజుల్లో బీసీలకు న్యాయం చేసే పార్టీ బిజెపి పార్టీ అని, తెలంగాణ ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారంటూ పేర్కొన్నారు.

## ఆగస్టు 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిచేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) ఆగస్టు-05:-** ఆగస్టు 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాల పై ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆగస్టు 15 నాటికి ప్రతి మండలంలో కేటాయించిన లక్ష్యాల మేరకు వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో గ్రౌండ్ కావాలని, లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు చూడాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ లో ప్రతి గ్రామానికి సంబంధించిన వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు ఈ సమావే శంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చ య్య, జిల్లా విద్యాధికారి డి మాధవి, డి ఎల్ పి ఓ లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 5 :** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను పోలీసులు గుర్తించగా రెవిన్యూ శాఖ వారు సీజ్ చేశారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు సంజయ్ గాంధీ నగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 130 ట్రాక్టర్ ల ఇసుక డంపులను గుర్తించడం జరిగింది. సంజయ్ గాంధీ నగర్ లో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచిన విషయంపై గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసే న రెడ్డి రామగుండం తహసీల్దార్ కి సమాచారం అందించగా వారు ఆర్ ఐ గారిని పంపగా వారి సమక్షంలో అక్ర మంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సిజ్ చేసిన తదుపరి విచారణ తరువాత వేలం వేసి వచ్చిన ఆదాయం ను ప్రభుత్వం ఖజానాకు పంపడం జరుగు తుంది అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ... రామగుండంలో స్థానిక ఎమ్మె ల్యే , గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రజల స్థానిక అవసరాలకు గోదావరి నుంచి ఇసుక తీసుకునేలా కల్పించిన వెసలుబాటును కొంతమంది అక్రమార్కులు వారి స్వలాభం కోసం దుర్వినియోగం చేస్తూ అధిక లాభం కోసం ఇసుక అక్రమంగా తరలించి డం పులు గా పోసి అక్రమార్జన కోసం ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగు తుంది ఇది చట్టరీత్యా నేరం . అక్రమం గా ఇసుక రవాణా చేసిన దంపుగా నిలు వచేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఆగస్ట్ 05 :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ స్టేట్ కోర్డినేటర్ వాకిటి సత్యం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.కోరుట్ల నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు యూరియా మీద అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుక యూరియా తక్కువ పంపడం జరిగిందని అన్నారు. యూరియా పంపిణీ తక్కువ చేస్తున్నప్పటికీ రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ వహించి సరిపడేలా రైతులకు అందజేయడం కోసం కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి యూరియా పంపిణీ కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత. దీనిపై కనీసం అవగాహన లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే యూరియా కొరత ఏర్పడ్డదని మాట్లాడడం భావ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక యూరియా,షుగర్ ఫ్యాక్టరీ, రైతుల రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వం కంటే 18, 19నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంతవరకు ఖర్చు పెడుతుందనేది గణాంకాలతో సహా తెలియజేస్తామని అన్నారు. మేము తెలియజేసే గణంకాలపై బిఆర్ఎస్



ప్రభుత్వంతో చర్చకు సిద్ధమేనని అన్నారు. అంతేకానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని కనీస అవగాహన లేకుండా అవగాహన లేకుండా మాట్లాడడం సరైనది కాదని అన్నారు షుగర్ ఫ్యాక్టరీ విషయంలో ఎంపీ అరవింద్ గారికి ప్రతి విషయం తెలుసు ఏ రోజు కూడా అరవింద్ గారిని బాండ్ పేపర్ విషయం గానీ పసుపు బోర్డు విషయం గానీ ఏనాడు కాంగ్రెస్ పార్టీ విమర్శించలేదు మిమ్మల్ని విమర్శించింది టిఆర్ఎస్ పార్టీ కానీ ఇప్పుడు యూరియా విషయంలో మాకు అన్యాయం జరుగుతుంది పసుపు బోర్డు కార్యాలయానికి ఆఫీసు గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని విన్నవించుకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని పసుపు బోర్డు ఆఫీస్ కొరకు కేటాయించారు ఇది రైతులపై రేవంత్ సర్కారుకు ఉన్న ప్రేమ యూరియా కోసం ప్రతిపక్షాలు అన్నీ కలిసి మాతో బీజేపీపై ఒత్తిడి తేవాలని కోరారు రేవంత్ రెడ్డి సర్కారు రైతు వ్యతిరేక సర్కారు అంటే ఊరుకునేది లేదు అన్నారు షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఇప్పటికే పాత బకాయిలు చెల్లించి చిత్తశుద్ధి చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని మూసేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీది యూరియా కొరత బిజెపి పార్టీది దయచేసి రైతులు అయోమయానికి గురికావద్దు. యూరియా కేంద్రాలలో పోలీసులు ఉండడమంటే అరెస్టుల కోసం కాదు ఎక్కువమంది రైతులు వస్తే క్రమశిక్షణ పాటించడానికి మాత్రమే పోలీసులు ఉన్నారు అదేవిధంగా యూరియా కొరత తీర్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఏనాలేని కృషి చేస్తున్నారు షుగర్ ఫ్యాక్టరీ విషయములో శ్రీధర్ బాబు గారు కమిటీ చైర్మన్గా ఉండి రైతు మనోభావాలను తెలుసుకొని సరైన వ్యక్తికి ఫ్యాక్టరీ నడుపుటకు ఒక కార్యాచరణ చేస్తున్నారు రూపొందిస్తున్నారు త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ విషయమే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుభవార్త వింటారు 10 సంవత్సరాలలో వడగండ్లకు అతివృష్టి అనావృష్టి జరిగితే పైసా కూడా ఇవ్వని సర్కార్ బి ఆర్ఎస్ గత మార్చి ఏప్రిల్లో వడగండ్ల నష్టపరిహారం 51 కోట్లు కేటాయించారు త్వరలోనే గౌరవ మంత్రి లక్ష్మణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ జరుగుతుంది ఎవరైనా యూరియా విషయంలో అవగాహన లేకుండా మాట్లాడి ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అటు రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని కోరడమైనది.ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రాష్ట్ర ఫిషర్మాన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేశ్, మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,రేగుంట గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం భూమానందం గౌడ్, కల్లెడ గంగాధర్,ఎండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,రెబ్బాస్ మల్లేష్,పరశురామ్, శంకర్,విలాస్ కాంగ్రెస్ నాయకులు, కిసాన్ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**చురకలు ప్రతినిధి,బీర్పూర్ ఆగస్టు 05 :** ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా బీర్పూర్ మండలంలోని కోమన్పల్లి , రంగసాగర్ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శైలజ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు, ఆశాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన




గంటలోపే తల్లి ముర్రు పాలు తాగించాలి. అవి ఒక టీకా లాగా పనిచేస్తాయని అన్నారు.ముర్రుపాలు కచ్చితంగా పిల్లలకు ఇవ్వాలని వాటిలోని ప్రాముఖ్యత రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని అది కచ్చితంగా ఆరు నెలలు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వాటిలో నీటి శాతం పాలలో గల ప్రాముఖ్యత గురించి తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. పోషక విలువలతో కూడిన అదనపు ఆహారం పిల్లలకు ఇవ్వాలి అని వివరించారు. డెలివరీ అయిన తల్లులకు పాలు పట్టే విధానము , తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి ,వనిత , ఆశలూ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కష్టాలు తీర్చేందుకు కాళేశ్వరం నిర్మాణం

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 5 :** తెలంగాణ రాష్ట్రంలో నీటి కష్టాలు తీర్చేందుకు మాజీ సీఎం కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై లైవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సందర్భంగా ప్రజలకు నిజాలు తెలుస్తాయనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కరెంటు కోతలు విధించిందని ఆరోపించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ శ్రేణులతో కలసి కాళేశ్వరం ప్రాజెక్టుపై లైవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఫోన్లో వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లలో రాని కరువు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏలా వచ్చిందని,బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి అన్ని సిద్ధం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం



కనీసం మోటర్లు ఆన్ చేసే పరిస్థితిలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు వ్యాక్సిన్ లాగా పనిచేస్తాయి



**చురకలు విలేఖరి,జగిత్యాల, రూరల్, ఆగస్టు 05 :** తల్లిపాలు బిడ్డకు వ్యాక్సిన్ లాగా పనిచేస్తాయని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు తాగించాలని డాక్టర్ సంజీవ్ అన్నారు.జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తారక రామ్ నగర్ లో అంగన్వాడీ కేంద్రాలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలా భాగంగా చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు మొదటి వారంలో తల్లి పాల వారోత్సవాలు అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమైనవని, వీటిలో అనేక పోషకాలతో పాటు విటమిన్లు ఉంటాయన్నారు.బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాల మీదనే పెంచాలని,దాంతో పాటు పోషకాలు అందించాలన్నారు.కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్స్, ఎస్ రాజమణి, అంగన్వాడి టీచర్ వసంత, రజిత,పిల్లలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ సలీంను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలనికి ఇటీవల వచ్చిన ఎంపిడిఓ సలిం ను మంగళవారం ఇబ్రహింపట్నం మండల సినియర్ బిఆర్ ఎస్ నాయకులు నేమురి సత్యనారాయణ,ఎలేటి చిన్నరెడ్డి లు శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఎలక్ట్రాన్ మీడియా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**చురకలు విలేఖరి,జగిత్యాల, ఆగస్టు, 05 :** జగిత్యాల జిల్లా టియూడబ్ల్యూజే హెచ్143 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం కోరుట్లలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజు గౌడ్ , ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు షికారి రామకృష్ణ తెలిపారు. ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోరుకంటి విజయ్ కోశాధికారిగా ఎనుగందుల గోపికృష్ణ ఉపాధ్యక్షులుగా వంగ ప్రభాకర్, పుల్ల శ్రీనివాస్, ఇలియాస్, సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెంబి మహేష్, ముధం శ్రీనివాస్, శ్రీగద్దె రత్నాకర్, జంగ ముకేష్, సహాయ కార్యదర్శిగా అనుపురపు సతీష్, పులిగోటి స్మరణ్ బాబు, ఎండి వాసిద్, మ్యాడారపు మారుతి,ప్రచార కార్యదర్శిగా చెట్ పల్లి నరేంధర్, బాలే ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శిగా తూర్పాటి సతీష్,తొగిటి లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు వీరికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.





# శ్రీచైతన్య యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 5 :** నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహిస్తున్న శ్రీచైతన్య యాజమాన్యం పై చీటింగ్ కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం జిల్లా విద్యాధికారి రాముకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా నిబంధనలకు విరుద్ధంగా జగిత్యాల పట్టణంలో శ్రీచైతన్య పాఠశాలను నిర్వహిస్తున్నారని, సోమవారం మండల విద్యాధికారి చంద్రకళ పాఠశాలను సీజ్ చేశార న్నారు.ఏలాంటి అనుమతులు లేకుండా, కనీస వసతులు లేకుండా, లిఫ్ట్ పని చేయని నాలుగు అంతస్తుల భవనంలో పాఠశాలను నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. శ్రీచైతన్య యాజమాన్యం పై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు భరత్,రామచంద్ర, సంజయ్,ప్రేమ కుమార్,ఆసీఫ్,నరేష్, పార్థు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 5 :** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజశ్రీ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని పోలాస సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాజశ్రీ మాట్లాడుతూ ప్రసవం జరిగిన గంట లోపు బిడ్డకు తల్లిపాలను పట్టించాలని, ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. గర్భిణీలు, బాలింతలు ఎక్కువగా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పప్పు దినుసులు తీసుకోవాలని సూచించారు. వర్షకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం 6 మాసాలు దాటిన పిల్లలకు అన్నప్రసాన చేయించారు. ఈ కార్యక్రమంలో డా.సౌమ్య, అంగన్వాడీ టీచర్లు మమత, జయప్రద, గంగాలక్ష్మి, ఏఎన్ఎం, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్కులు అందజేత



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 5 :** ధర్మపురి మండలం లోని రాయపట్నంలో రైతు బీమా పథకం కింద చెక్కులను మంగళవారం నాయకులు పంపిణీ చేశారు. వివిధ కారణాలతో మరణించిన ఇద్దరు రైతుల గొల్ల సత్తయ్య, గుడిసేల సతీష్ ల కుటుంబాలకు రూపాయలు ఐదు లక్షల చొప్పున చెక్కులను టిపిసిసి మెంబర్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ వారి కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి, రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామస్తులు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాందేని మొగిలి, ముఖ్య నాయకులు సింహరాజు ప్రసాద్, మహేష్,అంతర్పుల దేవవరం, శరత్, మల్లయ్య, తిరుపతి.డేవిడ్, రఘు అంజిత్,ప్రశాంత్, గంగరాజు, దుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలి




**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 5 :**
ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాద్యాయుడు ని నియమించాలని తపస్ ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మపురి మండలం లోని నేరెళ్ల, తుమ్మెనాల, రాయపట్నం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు పాఠశాలలోని ఉపాధ్యాయులను కలిసి తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని కోరారు.జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, రిటైర్మెంట్ బెనిఫిట్లతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లులను, నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను ఎమ్మెల్సీల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండి మహేష్, మండల అధ్యక్షుడు కాశెట్టి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్ పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పొలాల పరిశీలన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 5 :** మెట్‌పల్లి మండలం లోని ఆత్మకూర్ గ్రామ పరిధిలో గల మొక్క జొన్న పంట పొలాలను పంటల పరిశీలనలో భాగంగా మంగళవారం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త రాం ప్రసాద్ సమక్షంలో వ్యవసాయాధి కారులు రైతులతో కలిసి వరి,మొక్క జొన్న పంటలపై చీడపీడలు పరిశీలిం చారు.పంటల పరిశీలన అనంతరం రైతులు ఆందోళన చెందకుండా పంట ఎదుగుదలకోసం 19.19.19 10గ్రా లీటర్ నీరును లేదా మల్టీ -కె 5గ్రా లీటర్ నీటినీ కలిపి మూడుసార్లు పిచికారీ చేసుకోవాలని సూచిస్తూ విత్తనాశుద్ధి ఎరువుల యాజమాన్యంపై రైతులకి అవగాహన కల్పించారు. పంటలకు అధిక యూరియా వాడటం వలన వచ్చే దుష్ప్రభవాలు గురించి రైతులకు వివరించి పర్యావరణ సమతూల్యతను కాపాడాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రమేష్,వివిధ శాస్త్రవేత్తలు శ్రీనివాస్, రామకృష్ణ, రాజేంద్రప్రసాద్ మండల వ్యవసాయాధికారి దీపిక,ఏఈఓ భూమేశ్వర్, రైతులు ఉన్నారు.

## హల్దీ ఫంక్షన్లో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఆగస్ట్ 05 :** పట్టణం లో మన తెలంగాణ విలేకరి, నా ఇయుడబ్ల్యూజే (ఐ జె యు) గౌరవ అధ్యక్షులు మసుల ప్రవీణ్ కూతురి హల్దీ ఫంక్షన్లో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.వారితో పాటు రాష్ట్ర కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,ఎండి జాఫర్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలి

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 5 :** ప్రజలకు కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలని బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకెట విజయ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవలే మెట్పల్లి పట్టణంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని, పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద కుక్కల దాడిలో విద్యార్థులకు గాయాలయ్యాయని,మంగళవారం దుబ్బవాడలో జెట్టి మన్విక్ అనే బాలుడిని కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చియన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో కుక్కల పట్టుకోని మరోచోటుకు తరిలించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

## గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ సదస్సు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 5 :** ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల వ్యవసాయ బాలికల కళాశాల కరీంనగర్ విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ సదస్సులో భాగంగా కొడిమ్యాల మండలం రామకిష్టాపూర్ గ్రామాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో జనాభా,ప్రజలు నిర్వహిస్తున్న పనులు. గ్రామ సమస్యలపై విశ్లేషణ చేశారు.అనంతరం చార్టులతో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతి రెడ్డి, గంగారెడ్డి, రాజిరెడ్డి, బాపురెడ్డి, లక్ష్మినారాయణ, భూపతిరెడ్డి, తిరుపతి, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు రాజయ్య, రమేష్, స్వప్న, రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 5 :** జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం అందించగా బూడిద రంగు టీషర్టు, తెల్ల పంచ కట్టుకొని ఉన్న వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు, మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.మృతదేహం గురించి ఎవరైనా తెలిసిన వారి ఉంటే జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్, 8712556185 నంబర్ ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ఎవరైనా వేధిస్తే నేరుగా పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 5 :** విద్యార్థులను ఎవరైనా వేధిస్తే నేరుగా పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలి అని రామగుండం ఎస్ఐ సంధ్య అన్నారు. మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో రామగుండం, ముబారక్ నగర్ లోని ఎస్ టి . జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా రామగుండం ఎస్ ఐ సంధ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయ పడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్, స్నేహ లత మరియు,హెడ్ మాస్టర్ నోయల్ జోసెఫ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా...విద్యార్థులకు గాయాలు..





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 05 :** కుక్క అడ్డుగా వచ్చిందని బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడి విద్యార్థులకు తీవ్ర గాయాలైన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం జరిగింది.స్థానికులు తెలిపిన వివారాల ప్రకారం.. మండల కేంద్రంలోని విజ్ఞాన్, శ్రీ చైతన్య పాఠశాల్లో చదువుతున్న బొప్పాపూర్, గొల్లపల్లి కి చెందిన 9 మంది విద్యార్థులను ఓ ఆటో డ్రైవర్ తన ఆటోలో ఎక్కించుకొని బయలు దేరాడు.ఎల్లారెడ్డిపేట శివారులోని గాయత్రి డిగ్రీ కళాశాల సమీపానికి చేరుకోగానే ఆకస్మాత్తుగా కుక్క అడ్డుగా వచ్చింది.దీంతో ఏమీచేయలో తొచక ఆటో డ్రైవర్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. ఇందులో అర్షద్ అనే విద్యార్థికి తీవ్ర గాయ్యాలయ్యాయి కాలు విరిగింది నరాలు తెగిపోయి తీవ్రంగా రక్తశ్రావం అయ్యింది.మిగతా విద్యార్థులు వైభవ్, నందిని, శరణ్య, వాజీద్, కుశల్, రాజేశ్వర్, కైఫ్ స్వల్ప గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం మండల కేంద్రం లోని అశ్విని హాస్పిటల్‌కు తరలించగా డాక్టర్ జి సత్య నారాయణ స్వామి డాక్టర్ అభినయ్ , నేతృత్వంలో వైద్య బృందం చికిత్స అందజేశారు.ఈ విషయం తెలుసుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను అక్కడికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులను జిల్లా విద్యాదికారి వినోద్ ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత , మండల వైద్యాధికారి డాక్టర్ సరియ అంజుమ్, మండల విద్యాధికారి కృష్ణ హారి , విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎండి లతీఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ శరత్ సంతోష్ లు, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి ఉపాధ్యాయ బృందం, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్ పి టి సి సభ్యులు చిటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణా హారి, మండల్ కోఆప్షన్ సభ్యులు జబ్బర్ , ప్రముఖ కాంట్రాక్టర్ అజిత్ భాయ్ , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహేబ్ నాయకులు విజయ్ రెడ్డి , గిరిధర్ రెడ్డి, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి నందికిషన్ , ఎడ్ల రాజ్ కుమార్ మెండే శ్రీనివాస్ యాదవ్ గంట బుచ్చా గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, పందిళ్ళ సుధాకర్ గౌడ్, పరామర్శించారు, విద్యార్థుల పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి

**-మున్నూరు కాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తా**
**-మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి కూర సురేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభరావు పేట మండల కేంద్రంలో నీ నాయకమ్మ దేవాలయం వద్ద రెండు సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కూర సురేష్ నీ ఘనంగ శాలువాతో సన్మానించి,ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి,తర్వాత ఉమ్మడి సంఘాల అధ్యక్షులు మల్లేశం, మరియు బోయిన గారి శ్రీను, సిరపురపు రవి మాట్లాడుతూ గంభీరావుపేట గ్రామం నుండి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుల కు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.అన్ని సంఘాలతో మున్నూరు కాపులను ఏకతాటిపై తీసుకురావాలని , స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చాటాలని దానికి గాను కృషి చేయాలని తెలిపారు,తర్వాత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులకు,జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సురేష్ పేర్కొన్నారు.మున్నూరు కాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తానని మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి.మండల రాష్ట్ర జనాభాలో 24 శాతం ఉన్న మున్నూ రుకాపు కులస్థులు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో మగ్గుతున్నారని అన్నారు. బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేల కోట్ల రూపాయల ఆర్థిక సాయం చేస్తుండగా మున్నూరుకాపులకు ఆర్థికసాయం లేదని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజక వర్గాల్లో కాపులలందరినీ ఏకతాటిపై తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉమ్మడి సంఘ అధ్యక్షులు, మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు, అయిలేని బాబు, కార్యదర్శి, శీను, ఆదర్శ సంఘం1 అధ్యక్షుడు సిరపరపు రవి, రెండో సంఘ అధ్యక్షుడు, బోయన గారి లింగం,మాజీ మండల అధ్యక్షులు, బోయనగారి శీను,మరియు చత్రపతి శివాజీ సంఘ అధ్యక్షులు,పరశురాములు , కార్యదర్శి పల్లె శీను, కోశాధికారి వేషాల రాజు,అక్క పెల్లి రవి, నాగరాజు, సిరపరపు అంజయ్య, శంకర్, మేకర్తి బిక్షపతి,శీను,హరీష్, శంకర్ అరవయ్య, బిక్షపతి,, నాయకపు స్వామి వేషాల రాజు రమేష్, అడవయ్య, పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ దుర్గామాతకు కుంకుమ పూజలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత గుడిలో శ్రావణ మాసపుత్రక ఏకాదశి సందర్భంగా ఎల్లారెడ్డిపేట శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మధు గుండయ్య శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలతో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.శ్రీ దుర్గా మాతకు అభిషేకం నిర్వహించి మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకున్నారు.పూజ కార్యక్రమాలను తిలకించడానికి వచ్చినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు పులిహోర సిరా ప్రసాదాలను వితరణ చేశారు.శ్రీ దుర్గా మాత గుడి కమిటీ ప్రతినిధులు దుంపెన రమేష్,సద్ది లక్ష్మారెడ్డి,రావుల లింగారెడ్డి, నంది కిషన్ రావుల ముత్యంరెడ్డి, బండారి బాల్రెడ్డి,పారి పెల్లి సంజీవరెడ్డి పరుశురాములు గౌడ్,చకిలం నారాయణ మహిలకమిటీ ప్రతినిధులు దుంపెన స్రవంతి దుంపెన వరలక్ష్మి మేఘి మమత,జ్యోతి కటిక రాజేశ్వరి,లక్ష్మి నంది ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


VEMULA SRINIVASULU
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపురం గ్రామానికి చెందిన బొమ్మర వేణి ప్రవీణ్ కుమర్‌కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేయించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 05 :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి 1,2,3,4 సెంటర్ లలో తల్లిపాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తల్లులకు అంగన్వాడి టీచర్ లక్ష్మి వివరించారు. ముఖ్యంగా ముందుగా వచ్చే ముర్రుపాల గురించి 9 నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల విశిష్టత ను 24 నెలల లోపు పిల్లలకు తల్లుల వివరించారు. ఇంటింటికి గృహ సందర్శన చేసి తల్లిపాల గొప్పదనాన్ని తెలియజేసారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ బాలింతలు స్త్రీలు భోజనం చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పి. సరిత, కె. సుప్రియ, బి. రజిని కుమారి, ఎం లక్ష్మి, ఆయాలు రాధ, వనజ, ముత్యాలు, రమ తల్లులు పిల్లలు ఆశాలు పాల్గొని విజయవంతం చేశారు.

# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 58 మందికి జరిమానాలు

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త**
**-సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 05 :** సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 58 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులుమంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 58 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు సిరిసిల్ల మేజిస్ట్రేట్ జయశ్రీ గారు తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ....ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాబోయే ఎన్నికల్లో ఓటుతో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలి

**-బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**



రాబోయే ఎన్నికల్లో ఓడితో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలని పెద్దపెల్లి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు చందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్ద పెల్లి బి ఆర్ ఎస్ కార్యాలయంలో కాళ్వేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలను పవర్ పాయింట్ ప్రజంటెషన్ ద్వారా వివరించిన మాజీ మంత్రి హరీశ్‌రావు పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ప్రత్యక్ష ప్రసారం.పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు.కోరుకంటి చందర్, మాజీ మ్మెల్యే .పుట్ట మధూకర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై వాస్తవ విషయాల ను మాజీ మంత్రి హరీశ్‌రావు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించగా, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. దీనికి మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్,పార్టీ ముఖ్య నాయకులు కౌశిక హరి,గంట రాములు, రఘువీర్ సింగ్, ఉప్పు రాజ్‌కుమార్, గోపు అయిలయ్య యాదవ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు హాజరై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసే కుట్రలను ప్రజల గుర్తించి, రాబోయేఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై కక్షతోనే పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఏమైనా కక్షలు ఉంటే రాజకీయంగా ఎదుర్కొవాలనే కానీ, అమాయక రైతులకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. ఓవైపు వర్షాలు పడక.. ప్రాజెక్టు నీళ్లు విడుదల చేయక.. ఎరువుల కొరత.. వేసిన పంటలు ఎండిపోయి రాష్ట్రంలో ఎవుసం ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిలో నీళ్లు వృధాగా పోతున్నా కూడా పంటలకు సాగు నీరు ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాలం చెల్లిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నుంచి వెంటనే నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**కళ్ల ముందే నీళ్లు వృధాగా పోతుంటే గుండె అవిసిపోతున్నది.. :మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు బరాజ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజ మెత్తారు. కేసీఆర్‌పై కక్ష్యతో చుక్క నీళ్లు ఆకుండా గేట్లు తెరిచి పెట్టారని, కళ్ల ముందే నీళ్లు వృధాగా పోతుంటే గుండె ఆవిసిపోతుందని ఆవేదనవ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్దపల్లి జిల్లా ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఎనకట చెరువు మత్తడి తెగితే ఇసుక బస్తాలువేసి నీళ్లు ఆపుకునేటోళ్లం కానీ, నేడు మేడిగడ్డ బరాజ్‌లో రెండు ఫిల్లర్లు కుంగిపోతే తాత్కాలిక మరమ్మత్తులు చేసి నీళ్లు ఆపాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. కేవలం బీఆర్ఎస్ పార్టీని చులకన చేయాలనే దురేద్ధంతో ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇవ్వకుండా రైతులను గోసపెట్టుకుం టున్నదని ఆరోపించారు.కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శనకు వెళ్లినప్పుడు అక్కడ గోదావరి నుంచి నీళ్లు వృధాపోవడం చూసిన బీఆర్ఎస్ శ్రేణులు భావోద్వేగానికి గురయ్యారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటై రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని విమర్శించారు.

# వంతెనల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**-టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 5 :** కోరుట్ల మండలంలోని సంగెం, ఏకీన్పూర్ గ్రామాల్లో అసంపూర్ణంగా ఉన్న వంతెనల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం సంగెం, ఏకీన్పూర్ వంతెనల నిర్మాణపనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ సంగెం, ఏకీన్పూర్ గ్రామాల్లో అసంపూర్ణంగా ఉన్న వంతెనల నిర్మాణ పనులను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు మంత్రి సీతక్కకు విన్నవించగా, వంతెనల నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్రెడ్డి, మంత్రి సీతక్కలకు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. వంతెనల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారుల ను కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు తిరుమల గంగాధర్, శీలం వేణుగోపాల్, నంం, నేమురి భూమయ్య, లక్ష్మినారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 05 :** వీణవంక మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి 1,2,3,4 సెంటర్ లలో తల్లిపాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తల్లులకు అంగన్వాడి సిడిపిఓ సుగుణ,సూపర్వైజ్ రమాదేవి లు వివరించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు.ముందుగా వచ్చే ముర్రుపాల గురించి9 నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల విశిష్టత ను24 నెలల లోపు పిల్లలకు తల్లుల వివరించారు. అంగన్వాడీ టీచర్స్ తల్లులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి సభ్యురాలును పరామర్శించిన కొండూరి

**-నిలకడగానే ప్లేట్ లెట్స్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** గంభీరావుపేట మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు కొమ్మిరి శెట్టి విజయ లక్ష్మణ్ ను మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు మంగళవారం పరామర్శించారు.ప్లేట్ లేట్ పడిపోయి ఆశ్వీని హాస్పిటల్‌లో గత రెండు రోజులుగా విజయ చికిత్స పొందుతుంది.ఈ విషయం తెలుసుకొని టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆస్పత్రికి వెళ్ళి విజను లక్ష్మన్‌లను పరమర్షించారు, ఆమే ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు.ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు వారు సూచించారు.

## ఉపాధ్యాయుడు జవహర్ రెడ్డికి కన్నీటి వీడ్కోలు

**-హనుమకొండలో ముగిసిన అంత్యక్రియ వీసీలు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 5 :** ప్రభుత్వ ఉపాధ్యాయుడు అలుగువెల్లి జవహర్ రెడ్డి (61) అంత్యక్రియలు మంగళవారం హనుమకొండలో జరిగాయి. హుజురాబాద్ పట్టణానికి చెందిన జవహర్ రెడ్డి / జవహర్ పటేల్ 41 ఏళ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గతంలో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో పనిచేశారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలో పనిచేస్తున్నారు. గుండెపోటుతో ఆయన ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు శంతన్ రెడ్డి అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. ఆయన కుమారులు అమెరికా నుండి వచ్చిన అనంతరం అంత్యక్రియలు జరిగాయి. జవహర్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు రోధించిన తీరు పలువురిని కంటే తడి పెట్టించింది. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కడసారి జవహర్ రెడ్డిని చూసేందుకు తరలివచ్చారు. పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, స్నేహితులు జవహర్ రెడ్డి పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించి ఆయన మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 5 :** విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుకోవెల శ్యాంసుందర్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ భవన సముదాయం ముందు యుఎస్పిసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్య,ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అపరిష్కృతం గా ఉన్న సమస్యలు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు మంజూరు చేయాల



న్నారు.హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 2023 పీఆర్సి వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలి కేజీబీవీ యుఆర్ఎస్ ఉపాధ్యాయుల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలన్నారు.398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, 317 బాధిత ఉపాధ్యాయులకు స్థానికత కల్పిస్తూ న్యాయం చేయాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని, 2008 డి ఎస్ సి కాంట్రాక్టు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అడ్మినిస్ట్రేషన్ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డిటి ఎఫ్ అధ్యక్షులు రామ్ రెడ్డి, టిపిటిఎఫ్ అధ్యక్షులు రామచంద్రం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భుమేశ్వర్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నరేందర్, టి పి టి ఎఫ్ జిల్లా బాధ్యులు రఘుపతి యాదవ్, ఓజ్జ శ్రీనివాస్, రామేశ్వర్, పివి ప్రసాద్,శ్రీధర్ బల్ల సత్యనారా యణ, టివి కృష్ణ కుమార్, ప్రభాకర్, ఆంజనేయులు, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

# నజీముల్లా ఖాన్ సన్మానించిన ముజాహిద్ హుస్సేన్

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్,, ఆగస్టు, 05 :** కరీంనగర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నూతనము గా అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమోషన్ పొంది పదవి బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ నజీముల్లా ఖాన్ కు తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ గులాబీ పువ్వుల పుష్పముతో మరియు శాలువాతో సన్మానం చేసి స్వీట్ తినిపించి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్



హుస్సేన్ మాట్లాడుతూ మహమ్మద్ నజీముల్లా ఖాన్ దాదాపు వివిధ ప్రభుత్వ హాస్పిటల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం నుండి ఈరోజు ప్రమోషన్లు పొంది హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో అడ్మినిస్టర్ ఆఫీసర్ పని చేస్తూ ఇటీవల అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమోషన్ వచ్చిన మహమ్మద్ నజీముల్లా ఖాన్ హుజురాబాద్ నుండి కరీంనగర్ ప్రమోషన్ పై బదిలీ అయిన మహమ్మద్ నజీముల్లా ఖాన్ కు హుజురాబాద్ పట్టణంలో మురాద్ నగర్ ఎం ఎం హుస్సేన్ భవనములో తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మహమ్మద్ నజీమ్ ఖాన్ కు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు మహమ్మద్ సాజిద్ మహమ్మద్ అహ్మద్ మహమ్మద్ నజీర్ మహమ్మద్ అల్తాఫ్ మహమ్మద్ షబ్బీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మంగళవారం రోజు హుజురాబాద్ పట్టణం లో ఈ కార్యక్రమంలో జరిగింది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ కార్యక్రమం జరిగింది తెలియజేశారు.

# ఈనెల 11న నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ

**-జిల్లా విద్యాధికారి అన్న ప్రసన్నకుమారి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 5 :** ఈనెల 11న నులిపురు గుల నివారణ మాత్రలను మింగించే కార్యక్రమము నిర్వహించడం జరుగు తుందని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.1 నుండి19 సంవత్సరాల వయస్సు వారు అందరూ ఈ మాత్రను వేసుకోవాలి.ఈ అల్బెండజోల్ మాత్ర సురక్షితమైనది ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్ర మము ఈనెల 11న పెద్దపల్లి జిల్లాలోని అన్ని అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల యందు నిర్వహించు చున్నాము అని,ఈ రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యా యంలో జరిగిన జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి,



డా. జి. అన్నా ప్రసన్న కుమారి గారు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమములో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి అల్బెండజోల్ మాత్రను మింగిస్తారు. 1 నుండి 2 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి సగం మాత్ర, 2 నుండి 3 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి పూర్తి మాత్రను మరియు మిగిలిన వయస్సు గల వారికి పూర్తి అల్బెండజోల్ మాత్ర (400 యం.జి) ని మింగిస్తారు అని ఈ మాత్ర సురక్షితమైనదని, ఎలాంటి సమస్యలు తలెత్తవు అని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలోని 2,27,250 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందించుటకు సిద్ధంగా ఉంచాము అని అన్నారు. పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుంది, రక్తహీనత, చదువుపై శ్రద్ధ తగ్గడం, చిరాకు, మతిమరుపు లాంటి లక్షణాలు ఉంటాయి అని అన్నారు. నులి పురుగుల నిర్మూలనకు మాత్ర మింగటంతో పాటు అదనంగా నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నిరోధించటానికి, పరిసరాల పరిశు భ్రత, పాదరక్షలు ధరించుట, మరుగుదొడ్డి వాడుట, చేతులను శు భ్రంగా కడగడం, పండ్లను, కూరగాయలను కడుగుట, ఆహారం పై మూతను ఉంచుట, పరిశుభ్రమైన నీరును త్రాగుట, గోర్లను చిన్నవిగా ఉంచుకొనుట చేయాలి అని అన్నారు. తీవ్ర అస్వస్థత కలిగిన పిల్లలకు మరియు పాఠశాలలకు గైర్హాజరు అయిన పిల్లలకు 18.08.2025 వ రోజు (మాప్ అప్ డే) నాడు అల్బెండజోల్ మాత్రను మింగిస్తారు. ఇట్టి కార్యక్రమమును వివిధ శాఖల అధికారులు సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి. కిరణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీ బి. వేణుగోపాల్ రావు, డి. ఐ. ఈ. ఓ. శ్రీమతి కల్పన, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి శ్రీ జె.రంగారెడ్డి, జిల్లా ఎస్.సి. సంక్షేమ శాఖ అధికారి శ్రీ బి. వినోద్ కుమార్, జిల్లా హాస్పటల్ ఆర్. ఎం. ఓ. డా. రవీందర్, మున్సిపల్ కమీషనర్, సుల్తానాబాద్, శ్రీ టి. రమేష్, మున్సిపల్ కమీషనర్, మంథని శ్రీ సి.హెచ్. వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ, సూపరిండెంట్, శ్రీ సురేందర్, ఐ.ఆర్.సి.ఎస్., చైర్మెన్ శ్రీ కె. రాజగోపాల్, 108 సర్వీసుల నుండి కుమారస్వామిలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**-ఎస్సై ఆవుల తిరుపతి**



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 05 :** వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట కరీంనగర్ రహదారిపై ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.అనంతరం ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ..వాహనదారులుమద్యం సేవించి వాహనాలను నడపరాదని హెచ్చరించారు.వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కృషి చేయడం జరిగింది. పలు వాహనాలకు చలాన్లు విధించడం జరిగిందని తెలిపారు.వీరి వెంట సిబ్బంది రఘుపతి రెడ్డి, వినీత్, రమేష్ ఉన్నారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్ నాయకుని పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 5 :** కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ మరియు మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు లల్లు (యూసుఫ్) పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో జరిగాయి.హైదరాబాదులో మంత్రి శ్రీధర్ బాబు లల్లును శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి తినిపించారు. అలాగే లల్లుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నల్లల్లి శంకర్ పాల్గొన్నారు.

## నేడు జగిత్యాలకు మందకృష్ణ మాదిగ



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 5 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పర్యటించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాట్ల బుచ్చన్న తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు జగిత్యాలలో జరిగే వికలాంగులు, వృద్ధులు, వితంతువుల సన్నాహక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు, ఇతర పెన్షన్లను రూ. 4వేలకు పెంచాలని కోరుతూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన వికలాంగులు,వృద్ధులు, వితంతువులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నర్సయ్య, మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, నాయకులు రాజేష్, మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీడిన హత్య కేసు మిస్టరీ, వివాహేతర సంబంధమే కారణం

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఆగస్టు 05 :** కరీంనగర్ నగర శివారు లోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రైల్వే ట్రాక్ పక్కన జరిగిన హత్య కేసు మిస్టరీని కరీంనగర్ రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ముగ్గురు నిందితుల ను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

**ఘటన వివరాలు:**

జులై 29న సుభాష్ నగర్ కు చెందిన ఐలవేణి సంపత్ (45) రైల్వే ట్రాక్ పక్కన అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేసిన సంపత్, తన కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మృతుడి భార్య ఐలవేణి రమాదేవి (38)పై అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.

**పోలీసుల దర్యాప్తులో వెల్లడైన సంచలన విషయాలు:**

రమాదేవికి కిసాన్ నగర్ కు చెందిన కర్రె రాజయ్య (50) తో వివాహేతర సంబంధం ఉంది. భర్త సంపత్ మద్యానికి బానిస కావడంతో తరచూ రమాదేవిని కొట్టేవాడు. దీంతో విసిగిపోయిన రమాదేవి, రాజయ్య, తన దూరపు బంధువైన కీసరి శ్రీనివాస్ (35) (ఖాదర్ గూడెం) లతో కలిసి సంపత్‌ను హత్య చేయాలని ప్లాన్ వేసింది. ప్లాన్ ప్రకారం, రాజయ్య, శ్రీనివాస్ కలిసి సంపత్‌ను బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్దకు రమ్మని చెప్పి, అక్కడ మద్యం తాగారు. సంపత్ పూర్తిగా మత్తులోకి వెళ్లిన తర్వాత, రమాదేవి ఫోన్ చేసి అతడిని చంపమని చెప్పింది. రమాదేవి ఆదేశాల మేరకు రాజయ్య, శ్రీనివాస్ తమ వెంట తెచ్చుకున్న గడ్డి మందు (హెర్బిసైడ్)ను సంపత్ చెవిలో పోసి హత్య చేశారు. సంపత్ చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత, రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ ముగ్గురూ కలిసి సంపత్ కోసం వెతుకుతున్నట్లు నటించారు. చివరికి సంపత్ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు.

**అరెస్ట్ అయిన నిందితులు:**

కర్రె రాజయ్య (50) ఏ రాజు ఏ రాజన్న, కిసాన్ నగర్, కీసరి శ్రీనివాస్ (35), ఖాదర్ గూడెం, ఐలవేణి రమాదేవి (38), బుట్టి రాజారాం కాలనీ (మృతుడి భార్య). హత్యకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్ ఫోన్లను, మద్యం బాటిళ్లు , గడ్డి మందు (హెర్బిసైడ్) డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన కరీంనగర్ రూరల్ పోలీసులు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లు తాండ్ర నరేష్, లక్ష్మా రెడ్డి, వారి బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# హరిత ఇంధన ఉత్పత్తి పర్యావరణ హితం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 5 :** మానవాళి మనుగడకు భూగ్రహంపై ఉష్ణ తాపం తగ్గించడానికి, కర్బన ఉద్గారాలు నివారించి బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి స్థానంలో పర్యావరణ హితమైన సోలార్ ఇంధన ఉత్పత్తి వైపు విద్యుత్ వినియోగదారులు దృష్టి పెట్టాలని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ బి.సుదర్శనం అన్నారు. మంగళ వారం మెట్ పల్లి లో సోలార్ ఇంధన వనరుల ఆవశ్యకతపై నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడుతూ ప్రస్తుత విద్యుత్ అవసరాలకు దేశంలో థర్మల్ స్టేషన్ ల ద్వారా సింహభాగం ఉత్పత్తి జరుగుతోందని, బొగ్గు మండిం చడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా, మనుషులకు శ్వాసకోశ వ్యాధులు, ధూళి, పొగ వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఏర్పడి ఆసుపత్రుల పాలు కావాల్సి వస్తోందని తెలిపారు. ఈ సమస్యలకు ప్రత్యామ్నా యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం-సూర్య ఘర్ యోజన, పీఎం-కుసుమ్ తదితర పథకాలు ప్రవేశ పెట్టి కోట్లాది రూపాయలు సబ్సిడీల పేరిట అందించి హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సాహిస్తున్నాయని వాటిని అంది పుచ్చుకోవాలని సూచించారు. పౌరులు గా సమాజ హితం పట్ల మనందరికీ బాధ్యత ఉండాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సోలార్ పలకల ఉత్పత్తి దారులు వినియోగదారులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, కిలోవాట్ ఒక్కంటికి అయ్యే ఖర్చు, నిర్వహణ, గ్యారంటీ తదితర సందేహాల ను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో




మెట్ పల్లి డీఈ మధుసూదన్, ఏడీఈ మనోహర్, పరిశ్రమల యజమానులు గుంటుక విష్ణు, మైలారం లింబాద్రి, రాజేందర్, పౌల్ట్రీ పరిశ్రమ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వెల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సలీం, వ్యాపారవేత్తలు పండిత్, ప్రతాప్ రెడ్డి, నర్సారెడ్డి, భాస్కర్ రెడ్డి, ఏఈలు అమరేందర్, రవి, అజయ్, శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి

# పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 5 :** మన ఊరు-మన బడి, ఇజిఎస్ కింద ప్రభుత్వ పాఠశాలలో గత రెండేళ్ల క్రితం చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు రాకపోవడంతో పనులు చేపట్టిన విద్యా కమిటి చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కాంట్రాక్టుల కుటుంబాలు అప్పుల పాలవుతున్నారని పెండింగ్ బిల్లులను ఇప్పించి తమని ఆదుకోవాలంటూ మంగళవారం మండల విద్యాధికారి, తహసిల్దార్ నీత మరియు ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరిగి వ్యక్తిగతంగా ప్రజావాణిలో పిర్యాదు చేశామని అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని తెలిపారు. తమ ఇబ్బందులను గుర్తించి బిల్లులు చెల్లించకపోతే వచ్చే ఆగస్ట్ 15న అన్ని పాఠశాలలకు తాళాలు వేసే కుటుంబాలతో సహా రోడ్డున బైటాయించి నిరసన చెప్పడతామని బిల్లులు చెల్లించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. భోగ గంగాధర్, గాజవేన కుమార్, జంగిటి లింబాద్రి, జోగా ఆంజనేయులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంలో... డబ్బే ముఖ్యం

**-"నగదు" కోసం ఆశావహుల వెదుకులాట!**




**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

స్థానిక ఎన్నికలు రానున్నాయి. మూడునెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటూ.. హై కోర్టు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఐతే.. ఈ లోపు బిసి రిజర్వేషన్ల అంశం తెరమీదకు రావడంతో రిజర్వేషన్ల ఆమోదం అయిన తర్వాతే.. ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్న ప్రచారం జరుగుతోంది. బిసి రిజర్వేషన్ల అంశం కేంద్రం పరిధిలోనిది కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది. 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదమైనా.. కాకున్నా.. ఎన్నికలు నివహించాల్సిన ఆవశ్యకత ఏర్పడుతోంది. ఇదిలాఉంటే.. స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ లకు కార్యవర్గాలు లేక పాలన పడకేసింది. ఎలాగైనా మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించక తప్పని పరిస్థితి ఉత్పన్నమవుతోంది. మరోవైపు ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు ఒకవైపు ఏర్పాట్లు చేస్తోంది. ఓటర్ల లిస్టులూ సిద్దంగానే ఉన్నాయి. డబ్బున్నోళ్ళు ఆడే ఆటగా.. స్థానిక ఎన్నికలు తయారయ్యాయి. ఓటర్లకు డబ్బు పంపిణీ.. ప్రచారం, చోటా మోటా.. నాయకులను కొనడం, పోల్ మేనేజ్మెంట్ తదితర అంశాలు కీలక భూమిక పోషిస్తాయి. స్థానిక పోరు రాజకీయాలను రక్తి కట్టిస్తాయి. ఉత్కంఠను రేపుతాయి. మద్యం ఏరులై పారుతుంది. రాజకీయం పూటపూటకు రంగులు మారుతూ ఉంటుంది. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు భిన్నంగా స్థానిక ఎన్నికలు జరుగుతాయి.

**ఆశావహుల ఎదురుచూపు!**

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటింది. గతంలో స్థానిక సంస్థలన్నీ బి ఆర్ ఎస్ ఆధిపత్యంలోనే ఉండేవి. కానీ రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ హవా నడుస్తుండడంతో.. ఆ పార్టీ నుండి చాలా మంది ఆశావహులు పదవులు దక్కించుకోవాలని చూస్తున్నారు. గ్రామాల్లో సర్పంచులుగా, ఎంపిటిసిగా, పట్టణాల్లో కౌన్సిలర్లుగా గెలిస్తే. సమాజంలో గుర్తింపు, పరపతి, పేరు ఉంటాయనే ఉద్దేశంతో చాలా మంది ఉన్నారు. గతంలో ఎన్నికైన వారు కూడా.. తిరిగి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

**డబ్బు నీళ్లలా ఖర్చు..!**

స్థానిక ఎన్నికల్లో డబ్బు నీళ్లలా పారనుంది. సర్పంచ్, ఎంపిటిసి, కౌన్సిలర్, జెడ్పిటిసి లుగా ఎన్నిక కావాలంటే.. అందరితో మంచి సంబంధాలు, పార్టీ టికెట్ / గుర్తింపు ఉండడంతో.. పాటు.. డబ్బు కూడా నీళ్లలా ఖర్చు చేయాల్సిందే.. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ గా గెలిచేందుకు కోటి రూపాయలు ఖర్చు చేసిన వాళ్ళు కూడా ఉన్నారు. కౌన్సిలర్ గా పోటీ చేసి ఓటుకు ఐదువేలు గత ఎన్నికల్లో పంచిన వరకు సందర్భాలున్నాయి. ఎన్నికల్లో డబ్బే కీలక పాత్ర వహించనుందనేది నిర్వివాదాంశం.

**డబ్బు ఎలా?**

స్థానిక ఎన్నికల్లో ఆశావహులకు డబ్బు సమకూర్చుకోవడం సవాల్ గా మారింది. ఆశావహులు చాలా మంది రియల్ వ్యాపారంలో ఉన్నారు. ప్రస్తుతం రియల్ వ్యాపారం ఊపుమీద లేదు. ప్లాట్లు, భూములు ఉన్నప్పటికీ.. లిక్విడ్ క్యాష్ లేదు. ఒకవేళ భూములు, ప్లాట్లు విక్రయించేందుకు ప్రయత్నించినా అమ్ముడుపోని పరిస్థితి నెలకొంది. అలాగే అన్ని రకాల వ్యాపారాలు మార్కెట్ లో డౌన్ లో ఉన్నాయి. డబ్బులు మార్కెట్లో పుట్టడం లేదని, పరిస్థితి ఇలాగే కొనసాగితే... ఇబ్బందులు తప్పవని ఆశావహులు అభిప్రాయ పడుతున్నారు. గతంలో ఎన్ ఆర్ ఐ ల కుటుంబసభ్యులు ఎన్నికల్లో పోటీ చేసి అమెరికా డబ్బులు నీళ్లలా ఖర్చు చేసే వారు. కానీ ప్రస్తుతం అమెరికాలో పరిస్థితి బాగా లేకపోవడంతో.. అక్కడి నుండి డబ్బు ఫ్లో కూడా గణనీయంగా తగ్గింది. మండల స్థాయి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుండి చాలాకాలంగా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. బహిరంగ మార్కెట్లో వడ్డీకి కూడా డబ్బులు దొరకని పరిస్థితి చాలా మంది ఎదుర్కొంటున్నారు. ఆశావహులు స్థానికంలో పోటీకి మానసికంగా సిద్దమైనప్పటికీ నగదు సమయానికి అందుతుందా? లేదా? అనే మానసిక ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఏదిఏమైనా స్థానిక ఎన్నికల్లో డబ్బే ప్రధానం కానుంది. డబ్బే.. గెలుపోటములను ప్రభావితం చేయనుంది. నగదు సమకూర్చుకోవడం కోసం.. ఆశావహులు ఇప్పటినుండే తంటాలు పడుతున్నారు.